# ప్రణయ్ హత్య కేసులో.. నల్గొండ కోర్టు సంచలన తీర్పు



**నల్లగొండ ,మార్చి 10,**

నల్గొండ జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ప్రణయ్ హత్య కేసులో నిందితులకు శిక్ష విధించింది. ఎటు సుభాష్ శర్మకు మరణశిక్ష విధించగా మిగతా వారికి జీవిత ఖైదు విధించింది. మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కులాంతర వివాహం చేసుకున్న కారణంగా ప్రణయ్ ను హత్య చేసిన కేసులో

నిందితుల్లోమారుతి రావు చనిపోగా సుభాష్ శర్మకు ఉరి శిక్ష మహమ్మద్ అస్గర్ అలీ, మహమ్మద్ అబ్దుల్ బారి, మహమ్మద్ అబ్దుల్ కరీం,

తిరునగరి శ్రవణ్, సముద్రాల శివ, యం.ఏ నిజాం లకు రెండవ అడిషనల్ జడ్జి ఎస్సీ ఎస్టీ కోర్టు జీవిత ఖైదు విధించడం జరిగిందని ఎస్పి శరత్ చంద్ర పవర్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 జనవరి 31 అమృత, ప్రణయ్ ఇద్దరు కులాంతర ప్రేమ వివాహం చేసుకోగా ఇది నచ్చని అమృత తండ్రి మారుతీ రావు తట్టుకోలేక ప్రణయ్ హత్యకు కిరాయి హంతకులకు సుపారీ ఇచ్చాడు. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రి వద్ద మాటు వేసిన నిందితులు ప్రణయ్ ను అతి కిరాతకంగా చంపారు. ఇదే విషయంపై మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రణయ్ తండ్రి పెరుమల్ల బాలస్వామి ఫిర్యాదు మేరకు నిందితులు మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్ సీట్ దాఖలు చేయగా,ఐదేళ్ల పాటు కొనసాగిన వాదోపవాదల అనంతరం ఇవాళ నిందితుల్లోమారుతి రావు చనిపోగా సుభాష్ శర్మకు ఉరి శిక్ష అదేవిధంగా కేసులో మహమ్మద్ అస్గర్ అలీ, మహమ్మద్ అబ్దుల్ బారి, మహమ్మద్ అబ్దుల్ కరీం, తిరునగరి శ్రవణ్, సముద్రాల శివ, యం.ఏ నిజాం జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ 2వ అదనపు సెషన్స్ కోర్టు తుది తీర్పును వెలువరించడం జరిగిందన్నారు



ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితులకు శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, పి.శ్రీనివాస్,

మిర్యాలగూడ, బి.సుధీర్ కుమార్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు,, ప్రస్తుతం ఎస్డిపిఓకె రాజశేఖర రాజు, ఎస్డిపిఓ మిర్యాలగూడ, ప్రసాద్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎమ్మెల్జి వన్ టౌన్ సైది రెడ్డి, ఎస్సై వీరస్వామి, ఏ.యస్.ఐ మధుసూధన్, లైజన్ అధికారులు,%ూ%.నరేందర్, మల్లికార్జున్, జిల్లా ఎస్పీ అభినందించారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం.

**డ్రగ్స్, ఆన్ లైన్ బెట్టింగ్, మోసాలపై అప్రమత్తంగా ఉండాలి.**

**పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య పిలుపు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 10:**



శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం అని, యువత డ్రగ్స్, ఆన్ లైన్ బెట్టింగ్, మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ పోతరాజు సాయి చైతన్య పిలుపునిచ్చారు.
నిజామాబాద్ నూతన పోలీస్ కమిషనర్గా పోతరాజు సాయి చైతన్య, ఐపీఎస్, సోమవారం బాధ్యతలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య గారు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో రాజీపడేదే లేదని అన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని, మహిళా భద్రతకు కూడా పెద్ద పీట వేస్తామని పేర్కొన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, అర్బన్, రురల్ అని తేడా లేకుండా అమాయకులు మోసపోతున్నారని, సైబర్ నేరాల నివారణకు పోలీస్ శాఖ తరపున అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యువత డ్రగ్స్, ఆన్ లైన్ బెట్టింగ్ కు వ్యసనపరులపై బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్, బెట్టింగ్ కట్టడికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వెల్లడించారు.
ప్రజల సేవలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేసారు.

**2016 బ్యాచ్‌కు చెందిన సాయి చైతన్య.**

కాగా, 2016 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సాయి చైతన్య ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) బెనారస్ లో
ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ను అభ్యసించారు. ప్రస్తుతం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా విధులు నిర్వహిస్తూ, నిజామాబాద్ సీపీగా బదిలీ పై వచ్చారు.
గతంలో కటారం,
ములుగు ఏఎస్పీగా, వరంగల్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అదనపు డీసీపీగా, హైదరాబాద్ కమిషనరేట్ సౌత్ జోన్ డీసీపీగా పని చేశారు. ములుగు ఏఎస్పీగా ఉన్నప్పుడు తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు.

## విజయం సాధించాలంటే ఆలోచనలో మార్పు రావాలి.



**అమెరికా యూనివర్సిటీ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెసర్, డాక్టర్ వాణి గడ్డం.**

**విద్యార్థుల ఆలోచనలు, అవకాశాలు అనే అంశంపై టియులో విస్తృతోపన్యాసం.**

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, మార్చి 10:**



జీవితంలో విజయం సాధించాలంటే ఆలోచనలో మార్పు రావాలని అమెరికా యూనివర్సిటీ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెసర్, డాక్టర్ వాణి గడ్డం అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆలోచనలు, అవకాశాలు అనే అంశంపై యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల అధ్యక్షతన సోమవారం విస్తృతోపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెసర్, అకాడమిక్ ఎడ్యుకేషన్ అడ్వైజర్ డాక్టర్ వాణి గడ్డం ప్రధాన వక్త గా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డా.వాణి గడ్డం మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో విజయం సాధించాలంటే నిరంతర అధ్యయనం బహుముఖ విజయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మారుతున్న పోటీ ప్రపంచంలో ఎదుర్కొని నిలబడేందుకు ప్రధానంగా విద్యార్థులలో ఆలోచనల్లో మార్పు రావాలన్నారు. విద్యార్థి దశ నుండి భిన్నమైన గమ్య స్థానాల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండి దానిని సాధించేందుకు దార్శనికతతో ముందుకు పోవాలన్నారు.

# జిల్లా పాలనాధికారిని కలిసిన సీ.పీ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 10**



నిజామాబాద్ నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పి.సాయి చైతన్య సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ [illegible] మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన సీ.పీని కలెక్టర్ స్వాగతిస్తూ, అభినందనలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, సీ.పీ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బాధ్యతల స్వీకరణ.

**ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, మార్చి 10:**



జిల్లా ఎస్పీగా ఇటీవల బదిలీపై వచ్చిన రాజేష్ చంద్ర సోమవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటనని అన్నారు. చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ, ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.



**పోలీస్ స్టేషన్ తనిఖీ.**

కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదుదారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం, సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసుల పనితీరును మెరుగుపరుచుకునేందుకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఏఎస్పీ చైతన్య రెడ్డి ఉన్నారు.



# మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక సావిత్రిబాయి పూలే.

**- “సత్యశోధక్” పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య.**




**వేగుచుక్క న్యూస్, సిరికొండ, మార్చి 10:**

సమాజంలోని అసమానతలు రూపుమాపుటకు అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, మహిళా విద్యాభివృద్ధి, హక్కులు, సాధికారత కొరకు నిరంతరం కృషి చేసిన తొలితరం ఉద్యమ కారిణి, మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక సావిత్రి బాయి పూలే అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అన్నారు. భారతదేశ మొదటి ఉపాధ్యాయిని, సంఘ సంస్కర్త, క్రాంతి రేఖ జ్యోతి సావిత్రి బాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య మాట్లాడుతూ, అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను ప్రశ్నించి ప్రజలలో చైతన్యం కొరకు తన భర్త జ్యోతిరావు పూలే అందించిన తోడ్పాటుతో ఉద్యమించిన సావిత్రి బాయి పూలే జీవితం శ్లాఘనీయమన్నారు. సమాజంలోని మనుషులందరు సమానమేనని, తారతమ్యాలు లేని సమానత్వ సమాజమే మనందరి ఆశయం కావాలని, సావిత్రిబాయి స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి మహిళా సాధికారతకు సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,

# విమర్శలు కాదు.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి.

**కాంగ్రెస్ నాయకులకు బిజెపి నేత మోహన్ రెడ్డి హితవు.**

**ఎంపీ అరవింద్ చొరవతో అన్నిరంగాల్లో జిల్లాకు లబ్ధి అని వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 10:**



విమర్శలు మానుకుని జిల్లా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిదని కాంగ్రెస్ నాయకులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి హితవు పలికారు. సోమవారం బీజేపీ జిలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోహన్ రెడ్డి మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పార్టీలకతీతంగా జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఆ దిశగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఎంపీ చేస్తున్న అభివృద్ధి పనులకు సహకరించడం మానుకొని రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జిలతో పాటు, నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ఎంపీ పాటు పడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ప్రజా అవసరాలు తీరడం లేదని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శల వర్షం కురిపించారు. ఇకనైనా విమర్శలు చేయకుండా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారిస్తే మంచిదని మోహన్ రెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి మాట్లాడకుండా కేవలం పార్టీ నాయకుల పై అనవసర విమర్శలు చేయకుండా, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో న్యాలం రాజు, సుధాకర్, లక్ష్మీనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.